ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తే కఠిన చర్యలు

నేరేడ్‌మెట్, జూన్ 27: వాణిజ్య సముదాయాల ముందు ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మల్కాజిగిరి మున్సిపల్ డీసీ రాజు హెచ్చరించారు. డిఫెన్స్‌కాలనీ రిలయన్స్ సమీపంలో ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసుకున్న కూరగాయల షాపుపై పలువురు స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ అధికారులు గురువారం పరిశీలించి ఫుట్‌పాత్‌ను ఆక్రమించి వ్యాపారం చేసుకుంటున్న షాపును తొలగించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బాక్స్ డ్రైనేజీ పనులు పరిశీలన

రామంతాపూర్,జూన్ 27: రామంతాపూర్ డివిజన్‌లోని వివేక్‌నగర్‌లో 1కోటి 50 లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు గురువారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వివేక్‌నగర్ వీధింబర్ 1నుంచి 10 వరకు వర్షపునీరు, వరదనీటితో ఎన్నో ఏళ్లనుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ వరదకాలువ పనులు పూర్తైతే స్థానికుల ఇబ్బందులు తొలగుతాయన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగమణి,ఏఈ శ్వేత,వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న రజక సేవాసంఘం అధ్యక్షులు గోపి

రామంతాపూర్,జూన్ 27: తెలంగాణలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలను కోరుతూ రజక రిజర్వేషన్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపిరజక గురువారం ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రం లో రజకులను ఎస్సీ జబితాలో చేర్చే విధం గా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని అసెంబ్లీలో బిల్లుప్రవేశ పెట్టికేంద్రానికిపంపాలని కోరారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపి వేయాలంటూ వినతి



జీహెచ్ఎంసీ అధికారులకు వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

మల్లాపూర్, జూన్ 27: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ తిరుమలనగర్‌లోని పీఎన్ క్లాసిక్ అపార్ట్‌మెంట్‌పై జియో సెల్ టవర్ ఏర్పాటు నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ కాలనీ వాసులు గురువారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు బాలరాజు, మల్లేష్, బ్రహ్మచారి, స్వయం ప్రకాష్, పిఎస్ఆర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

రామంతాపూర్,జూన్ 27 : నాచారం మహకాళీ సహిత మహాకాళేశ్వర ఆలయం నూతన కార్యవర్గం గురువారం ఆలయ కమిటీ చైర్మన్‌గా గుంటుక కృష్ణా రెడ్డి,సభ్యులుగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, పూర్ణిమ,ప్రేమ్‌కుమార్,మహేశ్, రమేశ్‌కుమార్,నర్సింహమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఫిషరీష్ కమిషనర్‌ను కలిసిన గంగపుత్ర సంఘం నేతలు

రామంతాపూర్,జూన్ 27: రాష్ట్ర ఫిషరీష్ నూతన కమిషనర్‌గా నియమితులైన ప్రియాంకను గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి మల్లయ్య పలువురు ప్రతినిధులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐక్యకార్యాచరణ కమిటీ కన్వీనర్ కైరం కొండ యాదగిరి,అధికార ప్రతినిధి పాక మధుసూదన్,కార్యదర్శి రాజేశ్‌ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ ప్రియాంకకు కలిసి పుష్పగుచ్ఛం ఇస్తున్న గంగపుత్ర సంఘం నేతలు

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం



ధ్యానంపై శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, యోగా శిక్షకులు

మేడ్చల్, జూన్ 27 : ధ్యానంతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోచ్చని సీఎంఆర్ విద్యా సంస్థల కార్యదర్శి చామకూర గోపాల్ రెడ్డి అన్నారు. కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో గురువారం సహజ యోగ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ధ్యానంపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ధ్యానాన్ని ప్రతి రోజు ఆచరించడం ద్వారా గతంలో కంటే అధికంగా చదువులో ప్రతిభ చూపే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహజ యోగ ధ్యాన కేంద్రం సభ్యులు కృష్ణ, అమిత్‌సింగ్, సీఎంఆర్ సీఈ వో అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ, అకాడమిక్స్ డీన్ దేవదాస్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ పీవో నాగరాజు నాయక్, విజయశాంతి, రవీంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధీర్ఘకాల వ్యాధులకు హోమియో వైద్యం అద్భుతం



గణపతి సచ్చిదానందస్వామి,తెహిమీనాబాయి చిత్రపటాలకు పూలమాల వేస్తున్న డాక్టర్ లింగరాజుతదితరులు

రామంతాపూర్,జూన్ 27: దీర్ఘకాల వ్యాధులకు హోమియో వైద్యం అద్భుతంగా పనిచేస్తుందని రామంతాపూర్ ప్రభుత్వ హోమియో వైద్యాశాలలో గురువారం జరిగిన ధీర్ఘకాల శ్వాస కోశ వ్యాధులు అనే అంశంపై జరిగిన సెమినార్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు, ప్రొఫెసర్ రజనీచందర్,హోమియోపతి మాజీ అదనపు సంచాలకులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి ,హెచ్ఎంఏటీ అధ్యక్షులు డాక్టర్ గోపాల కృష్ణ పాల్గొన్నారు. అంతకు ముందు గణపతి సచ్చిదానంద స్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ సంఘ సంస్కర్త తెహిమీనాబాయి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గా ప్రసాదరావుతో పాటు పలువురు వైద్యులు,ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న సంఘాల ప్రతినిధులు

నేరేడ్‌మెట్,జూన్27: కాచిగూడకు చెందిన ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం డిమాండ్‌చేసింది. గురువారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ ముందు సంఘాల ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు మహిళల పట్ల లైంగిదాడులు పెరిగిపోతున్నాయని వాటిని నివారించడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్‌చేశారు. బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ లైంగిక దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు పైళ్ల ఆశయ్య, గుమ్మడి రాజు, నరేష్, హైద్వా జిల్లా కార్యదర్శి వినోద, రజత సంఘం ప్రతినిధులు జ్యోతి ఉపేందర్, సుభద్రమ్మ, వెంకటస్వామి గోపాల్ , రమేష్ , వెంకన్న , మంగ, సుల్తానా , నాగమణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తా..

వజ్రేష్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్, జూన్ 27: జవహర్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. గురువారం జవహర్‌నగర్ మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. అనంతరం అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రవి, లావణ్యసతీష్‌గౌడ్, శారదామనోధర్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు

రామంతాపూర్, జూన్ 27: రామంతాపూర్ యాదవ సంఘం నూతన కమిటీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పింజర్ల రఘు యాదవ్,ప్రధాన కార్యదర్శి చెట్టబోయిన అశోక్‌యాదవ్,కోశాధికారి అల్లాడి రాము యాదవ్,కార్యదర్శి సర్వాఆనంద్‌యాదవ్,యువజన విభాగం అధ్యక్షులు గా చెట్టబోయిన సురేశ్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా యాదవ సంఘం భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం నేతలు నూతన కమిటీ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ యాదవులు సంక్షేమ కోసం నూతనకమిటీ కృషి చేస్తుందన్నారు.

బధిరుల ఆశాజ్యోతి హెల్లన్ కెల్లర్

బధిర విద్యార్థులతో కళాశాల చైర్మన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ తదితరులు

నేరేడ్‌మెట్, జూన్ 27: బధిరులకు మూగవారికి, బధిరుల ఆశాజ్యోతి ప్రపంచ స్థాయిలో హెల్లన్ కెల్లర్ ఎందరికో స్ఫూర్తినిచ్చారని హెలన్ కెల్లర్ స్కూల్ చైర్మన్ పఠాన్ ఉమ్మర్‌ఖాన్ అన్నారు. గురువారం శ్రీకాలనీలోని హెల్లన్ కెల్లర్ బదిరుల కళాశాలలో హెల్లన్ కెల్లర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా 2024 సంవత్సరానికి గాను 10, 12వ తరగతిలో బదిర విద్యార్థులు ఎక్కువ మార్కులు తెచ్చుకొన్నవారికి కళాశాల చైర్మన్‌తో పాటు ప్రతినిధులు వారికి బహుమతులను అందజేసి సంతోషం వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఘట్‌కేసర్: మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవి ఆధ్వర్యంలో 3వ వార్డులో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ శ్రీవాణి 135 మందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు.

వర్షం నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు

చర్లపల్లి, జూన్ 27 : డివిజన్‌లో వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు తీసుకుంటున్నామని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడలో వర్షం నీరు తొలగింపు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు డ్రైనేజీ, నాలాలలో చెత్త తొలగింపు పనులు చేపట్టామని, ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులలో వర్షం నీరు నిలువకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్కిల్ సిబ్బందితో పాటు నాయకులు పాల్గొన్నారు.

మహిళ లకు సర్టిఫికెట్ల పంపిణీ

సిటీబ్యూరో, జూన్ 27(నమస్తే తెలంగాణ): శ్రీసాయి సమాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలరింగ్, మగ్గం వర్క్ శిక్షణ తరగతులకు హాజరైన మహిళలు, యువతులకు గురువారం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ కే. వీణూఆర్ఎన్ రెడ్డి చేతుల మీదుగా 100మందికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. మల్కాజిగిరిలోని సాయినగర్ కాలనీలోని సాయి బాబా ఆలయంలో సర్టిఫికెట్ల పంపిణీ చేశారు.

నిరుద్యోగ యువతకు నేడు జాబ్ మేళా

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 27: నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 28న జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పనా అధికారి నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్ మేళా జరుగుతుందన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ అర్హత కల్గిన యువతీ యువకులకు జాబ్‌మేళాకు హాజరుకావాలని, వేతనం రూ.15వేల నుంచి రూ.25 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువత డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.ఎస్ఐసీ.జీవోవీ.ఇన్. పోర్టల్‌లో రిజస్టర్ చేసుకోవాలన్నారు. వివరాలకు 7386809422 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మత్తు పదార్థాలు అమ్ముతున్న ముగ్గురి అరెస్టు

మల్కాజిగిరి, జూన్ 27: మత్తు పదార్థాలు (ఎండీఎంఏ)అమ్ముతున్న ముగ్గురిని అరెస్టు చేసిన సంఘటన మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో పోలీసులు మల్కాజిగిరి అనుటెక్స్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. అటుగా వచ్చిన వాహనాన్ని ఆపి తనిఖీలు చేయగా వారి వద్ద 4గ్రాముల ఎండీఎం స్ఫటిక రూపంలో ఉన్న తెల్లని ఫౌడర్ మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరు బెంగళూర్ నుంచి తీసుకొచ్చి కొంత వీరు వినియోగించుకుని మిగిలింది అమ్ముతున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని సికింద్రాబాద్ మెట్టుగూడకు చెందిన సెబాస్టిన్ ఆంథోని, మల్కాజిగిరి పీవీఎన్ కాలనీకి చెందిన రాకేష్‌కుమార్, భాసుప్రసాదలను అరెస్టుచేసి రిమాండుకు తరలించారు.

ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న ముగ్గురు నిందితులు

పదోన్నతులు కల్పించి..సమస్యలు పరిష్కరించండి

సీడీఎంఏ వీపీ గౌతంను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రభాకర్‌యాదవ్

జవహర్‌నగర్, జూన్ 27: తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి, సమస్యలు పరిష్కరించాలని సీడీఎంఏకు తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్‌యాదవ్ కోరారు. గురువారం తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో సీడీఎంఏ వీపీ గౌతంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ వీపీ గౌతం సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ మేరకు ప్రభాకర్‌యాదవ్ సీడీఎంఏను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వరంగల్ ఆర్‌డీఎం సయ్యద్ మసూద్, హైదరాబాద్ ఆర్‌డీ శ్రీనివాస్‌రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటగోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడండి

కాప్రా, జూన్ 2: కాప్రా మండల పరిధిలో పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమైపోతున్నాయని, వాటిని రక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గం అధికార ప్రతినిధి లక్ష్మణ్‌గౌడ్, వెంకులు కాప్రా తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ సుచరితను కలిసి కాప్రా రెవెన్యూమండలం పరిధి చక్రీపురం సర్వేనంబర్ 215, 222 పరిధిలో ఉన్న దాదాపు మూడువేలకు పైగా ఉన్న ప్రభుత్వస్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా విభజించి వాటిలో గదులను నిర్మించిన ఓ వ్యక్తి ఇతరులకు అమ్ముకుంటున్నాడని, దీనిపై కొంతకాలంగా ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు సరియైన చర్యలు చేపట్టకపోవడంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపించారు. వెంటనే సదరు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి అక్రమార్కుల ఆటలు కట్టించాలని, దాన్ని ప్రభుత్వానికి స్వాధీనం చేసి ప్రజోపయోగ కార్యకలాపాలకు వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ నియోజకవర్గం అధికార ప్రతినిధి ఎం.లక్ష్మణ్‌గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రేగొండ వెంకటేశ్వర్లు (వెంకులు) తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ సుచరితను కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న బీజేపీ నాయకులు

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



జనరల్ మేనేజర్ వి.అశోక్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్, జూన్ 27: తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సైనిక్‌పురి నూతన జలమండలి జనరల్ మేనేజర్ వి. అశోక్‌ను గురువారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జీఎం వి. అశోక్‌ను కోరారు. సానుకూలంగా స్పందించి తాగునీటి సమస్యలురాకుండా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

రామంతాపూర్,జూన్ 27 : ఉప్పల్ డివిజన్‌లో రూ.75 లక్షలతో జరగుతున్న అభివృద్ధి పనులను గురువారం కార్పొరేటర్ మందమూల రజితా పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా చూడాలన్నారు. విజయపురి కాలనీలో డ్రైనేజీ పనుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వసంత,నాయకులు మోహన్‌రెడ్డి,దేవిరెడ్డి,రవికుమార్‌గౌడ్,మదన్‌గౌడ్,ప్రభాకర్‌రెడ్డి,వెంకన్న,బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించాడు..విడాకులిచ్చాడు.. అయినా ఆగని వేధింపులు

జవహర్‌నగర్, జూన్ 27: ప్రేమించి పెండ్లి చేసుకున్నారు... వేధింపులతో వేగలేక విడాకులు తీసుకుంది... అయినా మొదటి భర్త మెసేజ్‌బాంబర్‌యాప్‌తో ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. రెండో వివాహం చేసుకుని సజావుగా సాగుతున్న సంసారంలో మొదటి భర్త బెదిరింపులకు పాల్పడటంతో మహిళ అతనిపై జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. బాధితురాలి కథనం ప్రకారం... దమ్మాయిగూడ శ్రీయుగఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న గాలి హరిచందన(42) తన రెండో భర్త మనవ్యాల్ మత్తేటితో కలిసి ఉంటుంది. 2011లోనే అరుణ్‌కుమార్ గైక్వాడ్‌తో హరిచందన ప్రేమ వివాహం చేసుకుంది. అప్పట్లో హరిచందనను తనమొదటి భర్త హింసిస్తుంటడంతో అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. 2012లో బాబు పుట్టినా పట్టించుకోకపోవడంతో పాటు వేధింపులకు గురిచేయడంతో 2013లో కోర్టు నుంచి విడాకులు కూడా తీసుకుంది. 2015లో మరో వివాహం చేసుకుంది. అయినప్పటికీ మొదటి భర్త మెసేజ్‌లు పలు యాప్‌లతో పాటు రెండో భర్త కుటుంబసభ్యులపై అసభ్య పదజాలంతో మెసేజ్‌లు చేస్తూ ఆన్‌లైన్ నుంచి కాల్స్ చేస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్ అధినేతను కలిసిన పలువురు నేతలు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవెల్లి ఫాం హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్‌నాయకులు బన్నాల ప్రవీణ్,బీఆర్ఎస్ నేతలు సాయిజెన్‌శేఖర్, సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఎర్రవెల్లి వ్యవసాయక్షేత్రం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. –రామంతాపూర్

పార్కు స్థలాన్ని పరిరక్షించాలి



కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

మేడ్చల్, జూన్ 27: మేడ్చల్ పట్టణ పరిధిలోని సత్యనగర్ కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డికి కాలనీవాసులు గురువారం వినతి పత్రం సమర్పించారు. 2000 గజాల్లో తమ లే ఔట్‌లో ఉన్న పార్కు స్థలాన్ని కొందరు రియల్టర్లు కన్నేశారన్నారు. ఎవరైనా పార్కు స్థలం జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. ఇందుకు కమిషనర్ నాగిరెడ్డి స్పందిస్తూ పార్కు స్థలానికి సంబంధించి సర్వే చేపట్టి, కబ్జాకు గురి కాకుండా కాపాడుతామని హామీ ఇచ్చారు.

బాలాజీ ఎన్‌క్లేవ్ అభివృద్ధికి సహకారం అందిస్తాం

రామంతాపూర్,జూన్ 27: చిలుకానగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ అన్నారు. గురువారం బాలాజీ ఎన్‌క్లేవ్ నూతన కార్యవర్గాన్ని ఆమె అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు వేణుగోపాల్‌రెడ్డి,ఉపాధ్యక్షులు పీవీ రమణ గుప్తా,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.క్యావీన్‌కెడి,సంయుక్త కార్యదర్శి కె. శశికుమార్, కోశాధికారి ఎస్‌కె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్

హత్య కేసులో ఇద్దరికి రిమాండ్

ఘట్‌కేసర్,జూన్27: ఘట్‌కేసర్ నివాసి గడ్డం మహేశ్ హత్య కేసులో పోలీసులు గురువారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మహేష్ హత్యకు సహకరించిన శ్రీరాములు ,రాజు పరారీలో ఉన్నారు.వీరిద్దరు ఘట్‌కేసర్ పోలీస్టేషన్ సమీపంలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఉన్నట్లు పక్కా సమాచారాన్ని అందుకున్న పోలీసులు ఈనెల 26న అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.మహేశ్ హత్య కేసులో ప్రధాన నిదితులైన ప్రవీణ్,శ్రీనివాస్‌కు సహకరించినట్లుగా రాజు, శ్రీరాములు అంగీకరించారు.శ్రీరాములు నుంచి మృతుడు మహేశ్‌కు సంబంధించిన బంగారు గొలుసు,ఉంగరం,సెల్‌ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వ్యభిచారం చేయించిన వ్యక్తికి జైలు శిక్ష

మేడ్చల్, జూన్ 27: యువతి ఆర్థిక పరిస్థితులను ఆసరా చేసుకొని వ్యభిచారంలోకి దింపిన వ్యక్తికి న్యాయమూర్తి 9 ఏండ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. మేడ్చల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణమూర్తి వివరాల ప్రకారం...నగరంలోకి టీఎస్ఐఐసీ కాలనీ జీడిమెట్లకు చెందిన వీరరాజు 2002లో ఓ యువతిని వ్యభిచారంలోకి దింపి, వ్యభిచారం గృహం నడిపించాడు. వ్యభిచారం గృహం నడుస్తుందనే సమాచారంతో పోలీసులు దాడి చేయగా గృహంలో శ్రీకాంత్ అనే విటుడు పోలీసుల చేతికి చిక్కాడు. పోలీసులు వీరరాజు, శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసి, విచారణ చేయగా బలవంతంగా వ్యభిచారంలోకి దింపాడని తేలడంతో మేడ్చల్ అసిస్టెంట్ సేషన్స్ న్యాయస్థానంలో హాజరు పర్చారు. గురువారం తుది విచారణ రాగా నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావడంతో వీరరాజుకు 9 ఏండ్ల జైలు శిక్ష, శ్రీకాంత్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ మేడ్చల్ అసిస్టెంట సేషన్స్ న్యాయమూర్తి అజయ్‌యాదవ్ తీర్పు వెలువరించారు.

మత్తుతో యువత భవిష్యత్ చిత్తు

విద్యార్థునుద్దేశ